---

# ఏరీతి నెవ్వరు నిన్ను నెట్టు భావించినాను

ప: ఏరీతి నెవ్వరు నిన్ను నెట్టు భావించినాను వారివారి పాలికి వరదుడవౌదువు

చ: చేరికొల్చిన వారికి జేపట్టు గుంచమవు కోరినుతించిన వారి కొంగుపైడివి

మేరతో దలచు వారి మేటి నిధానమవు సారపు వివేకులకు సచ్చిదానందుడవు

చ: కావలెననేవారికి కామధేనువవు మరి సేవసేసేవారికి చింతామణివి నీవే

గతన్నెవారికి నిఖిల రక్షకుడవు వావిరి శరణువేడేవారి భాగ్యరాశివి

చ: నిన్ను బూజించేవారి నిజ పరతత్వమవు యిన్నిటా నీదాసులకు నేలికెవు

యెన్నగ శ్రీవేంకటేశ యిహపరములకును పన్ని కాచుకున్న వారిఫలదాయకుడవు

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla